

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 10 నవంబర్ 2026 పేజీలు:20

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే 'లక్ష్యం'గా ... ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు కృషి చేయాలి

- పలు సంఘాల జె ఎ సి నాయకుల పిలుపు

మిర్యాలగూడ,నవంబర్ 09,(ప్రజాజ్యోతి):

అన్ని అర్హతలు, అవకాశాలు ఉన్న మిర్యాలగూడను 'జిల్లా'గా ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంగా రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఉందని సామాజికవేత్త జాడి రాజు,ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య.

వివరాలు 2లో

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన

- ఎమ్మెల్యేలు వేముల వీరేశం, - మందుల సామేలు, బి ఎల్ ఆర్





నల్లగొండ నవంబర్ 9 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలతో పాటు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

- మిగతా 2 లో



నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం!

- కారుణ్య నియామకం పేరుతో భారీ మోసం.. 14 మంది అరెస్ట్..
- మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారుల పాత్ర..
రూ.13 లక్షలకు ఒప్పందం..- రూ.5 లక్షల నగదు,
కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు స్వాధీనం..
- నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



02

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా

గాజుల సుకన్య శ్రీనివాస్‌కు మరోసారి అవకాశం

- నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు



నల్లగొండ నవంబర్ 9
(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్: తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా మరోసారి అవకాశం కల్పించడంపై గాజుల సుకన్య శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో పాటు పార్టీ అధిష్ఠానానికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

గురుకులంలో బాలికలకు భద్రత కరువైందా?

- విద్యార్థినుల పట్ల పారిశుద్ధ్య కార్మికుడి అసభ్య ప్రవర్తనపై తీవ్ర ఆరోపణలు







నిడమనూరు, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):

నల్లగొండ జిల్లా నిడమనూరులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో బాలికల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. గురుకులంలో పనిచేస్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికుడు విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, అనుచితంగా తాకుతూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే తీవ్ర ఆరోపణలు వెలువడటం కలకలం రేపుతోంది.

- మిగతా 2 లో

నకిలీ మరణ ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం!

మొదటిపేజీ తరువాయి

నల్లగొండ నవంబర్ 09 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనంతరం మరణించినప్పటికీ, విధుల్లో ఉండగానే మరణించినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఆయన కుమారుడికి కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించిన మోసపూరిత వ్యవహారాన్ని నల్లగొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కుటుంబ సభ్యులు, బంధువులు, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది సహా 14 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

రూ.13 లక్షలకు ఒప్పందం.. పక్కా పథకం..

నకిరేకల్ మండలం ఒగోడు గ్రామానికి చెందిన చామకూరి వెంకటేశ్వర్లు శాలిగౌరారం పీహెచ్‌సీలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేసి 31-05-2025న పదవీ విరమణ పొందారు. అనారోగ్యంతో 17-11-2025న మరణించారు. అయితే ఆయన విధుల్లో ఉండగానే మరణించినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి కుమారుడు చామకూరి రాజుకు కారుణ్య నియామకం కల్పించేందుకు నిందితులు కుట్ర పన్నారు. ఈ వ్యవహారంలో మృతుడి భార్య వసంతతో రూ.13 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

ఆధార్ చిరునామా మార్పు.. నకిలీ సర్టిఫికెట్..

మృతుడి బంధువులైన చామకూరి రాజశేఖర్, చామకూరి రవీందర్ సమన్వయంతో మీ సేవా కేంద్ర నిర్వాహకుడు పనస చంద్రశేఖర్ అలియాస్ చందు ద్వారా ఆధార్ చిరునామాను మార్చారు. తప్పుడు చిరునామా ఆధారంగా 28-05-2025న విధుల్లో ఉండగానే వెంకటేశ్వర్లు మరణించినట్లు నల్లగొండ మున్సిపాలిటీ నుంచి నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం పొందారు. ఈ ప్రక్రియలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ శివ జనార్ధన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు.

తప్పుడు నివేదికలతో కారుణ్య ఉద్యోగం..

నకిలీ ధ్రువీకరణ పత్రం ఆధారంగా శాలిగౌరారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆకుల కృష్ణ సూర్య శిల్ప సంబంధిత ఫైలును డీఎంహెచ్ఓ కార్యాలయానికి పంపించారు. అక్కడి అధికారులు, సిబ్బంది తప్పుడు విచారణ నివేదికలు రూపొందించి సమర్పించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ పత్రాల ఆధారంగా చామకూరి రాజుకు దామరచర్ల పీహెచ్‌సీలో కారుణ్య నియామకం కింద ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు.



14 మంది అరెస్ట్.. ఇద్దరు పరారీలో..

ఈ కేసులో చామకూరి వసంత, చామకూరి రాజు, కంచర్ల జగన్నాధ రెడ్డి, రాచకొండ వెంకటేశ్వర్లు అలియాస్ వెంకట్ గౌడ్, డాక్టర్ ఆకుల కృష్ణ సూర్య శిల్ప, పనస చంద్రశేఖర్ అలియాస్ చందు, కట్ల సతీష్, ముక్కముయిల శివ జనార్ధన్, ఎన్. ప్రదీప్ రెడ్డి, పోలె రంజిత్ కుమార్, నాగిరెడ్డి జితేందర్ రెడ్డి, మహబూబ్ అలీ, గింకల రాకేష్ యాదవ్, తుంగతుర్తి మోహన్ కృష్ణలను పోలీసులు అరెస్ట్ చేశారు.చామకూరి రాజశేఖర్, చామకూరి రవీందర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.నిందితుల నుంచి రూ.5 లక్షల నగదు, కంప్యూటర్, ప్రింటర్, 12 సెల్‌ఫోన్లు, మృతుడి ఫొటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నల్లగొండ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు 04-11-2026న వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ కె. శివరామిరెడ్డి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఇన్‌చార్జ్ సీఐ కె. ఆది రెడ్డి, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు చేపట్టి మోసాన్ని ఛేదించారు.

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే 'లక్ష్యం'గా ... ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు తమ్మడబోయిన అర్జున్ లు అన్నారు. సోమవారం మిర్యాలగూడలోని జ్యోతిరావు పూలే భవనంలో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ప్రజాసంఘాలు,రాజకీయ పార్టీల సమావేశం లో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జిల్లా ఏర్పాటుకు అన్ని అర్హతలు,అవకాశాలు మిర్యాలగూడకు ఉన్నప్పటికీ,రాజకీయ దురుద్దేశంతో చిన్న నియోజకవర్గాలను జిల్లాగా చేశారని మిర్యాలగూడ ను జిల్లా చేసే విషయంలో వివక్ష చూపించారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మరో కొత్త జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం సంవత్సరాల తరబడి ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు ,రిలే నిరాహార దీక్షలు చేసిన మిర్యాలగూడను విస్మరించడం సరైంది కాదన్నారు. జిల్లాల ఏర్పాటు సమయంలో మిర్యాలగూడ జిల్లా కావలసి ఉన్నప్పటికీ రాజకీయ దురుద్దేశంతో పక్కన పెట్టారని ప్రస్తుతం 34వ, జిల్లాగా మిర్యాలగూడను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొత్తగా జయపాల్ రెడ్డి జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు ఊహగానాలు వస్తున్నందున వాటికంటే ముందు ఎంతో కాలంగా ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల మేనిఫెస్టోలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు మొదటి అంశంగా ఉన్నదని జిల్లా ఏర్పాట్లుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. అదేవిధంగా నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, కేతావత్ శంకర్ నాయక్ లు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుపై స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అడ్వకేట్ సత్యనారాయణ,రాపోలు పరమేష్,దాసరాజు జయరాజు,మాలోతు దశరథ నాయక్,ఈశ్వర చారి,అంజి బాబు, భాస్కర్, సైదులు,రాజు, వెంకట నర్సయ్య, శంకర్, అంజయ్య, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు, బి ఎల్ ఆర్

మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, (బి ఎల్ ఆర్) నియోజకవర్గ నాయకులు చామల శ్రీనివాస్‌రెడ్డి, లింగాల వెంకన్న, యాస కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



గురుకులంలో బాలికలకు భద్రత కరువైందా?

మొదటిపేజీ తరువాయి

విద్యార్థినులకు విద్యతోపాటు పూర్తి రక్షణ కల్పించాల్సిన బాధ్యత గురుకుల యాజమాన్యంపై ఉంది. అలాంటి విద్యాసంస్థలోనే ఈ తరహా ఆరోపణలు రావడం పలు అనుమానాలకు తావిస్తోంది. బాలికల భద్రత విషయంలో యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? విధుల్లో ఉన్న సిబ్బంది ప్రవర్తనను పర్యవేక్షించేది ఎవరు? విద్యార్థినులు తమ సమస్యలను నిర్భయంగా వెల్లడించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల వ్యవస్థ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి,మహిళా అధికారుల సమక్షంలో విద్యార్థినుల నుంచి ఎలాంటి ఒత్తిడి లేకుండా గోప్యంగా వివరాలు సేకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలపై సమగ్రంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా తేల్చాలని కోరుతున్నారు.బాలికలు విద్యనభ్యసించే గురుకులాలు భయాందోళనలకు నిలయాలుగా కాకుండా, భద్రతకు భరోసా ఇచ్చే కేంద్రాలుగా ఉండాలి. విద్యార్థినులు ఎలాంటి భయం లేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పించాలి. ఇలాంటి ఆరోపణలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి, బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకలు


కొండమల్లేపల్లి,నవంబర్ 09, (ప్రజా జ్యోతి):



మల్లేపల్లి మండల పరిధిలోని కేశ్యతండా గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచనలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి వారి ఇళ్ల వద్ద దీపావళి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం, దీపావళి పండుగ ఒకేరోజు రావడం మరింత ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాల సొంతింటి కల నెరవేరుతోందని, వారి జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఆనందంలో భాగస్వాములు కావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి విజేందర్ రెడ్డి, ఎంపీడీవో స్వర్ణలత మాట్లాడుతూ.. లబ్ధిదారులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమన్నారు. లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి ఆనందాన్ని చూడటం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మ భీమ్లా నాయక్, వార్డు సభ్యులు హతీరామ్, విజయ, లబ్ధిదారులు సుజాత, రాము, శంకర్, పత్య, బాలు, రాందాస్, సాలి, సునీత తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను రద్దు పరచాలి

వలిగొండ నవంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):



వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ప్రకటించిన ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాలో గ్రామపంచాయతీ పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా పట్టణాలలో బహుళ అంతస్తులు ఉన్నవారికి, ఆర్థిక అభివృద్ధి ఉన్నవారికి ఏకపక్ష నిర్ణయంతో ఇళ్లను కేటాయించడం తో నిజమైన లబ్ధిదారులు నష్టపోతున్నారని వెలువర్తి గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో లబ్ధిదారుల జాబితాను రద్దు పరచాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికార పార్టీ నాయకులు వారి ఇష్టానుసారంగా గ్రామసభ నిర్వహించకుండా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితాపై పూర్తిస్థాయిలో పరిశీలన జరిపి నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేద్దాం

- కోదాడ మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా సతీష్

కోదాడ టౌన్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):



కోదాడదీపావళి పండుగ సందర్భంగా తొగర్రాయి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అభిమానులు కోదాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కట్టా సతీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కట్టా సతీష్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ వైపు మరింత మంది ఆకర్షితులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో పార్టీలో పనిచేసి ఇతర పార్టీల్లోకి వెళ్లిన వారిలో చాలామంది తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.అందరం ఐక్యంగా, సమిష్టి కృషితో ముందుకు సాగుతూ కోదాడ మండలంతో పాటు ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధూపాటి సతీష్, పోతురాజు గోపికృష్ణ, అమరబోయిన నాగేశ్వరరావు, కంపసాటి వినోద్, ధూపాటి మధు తదితరులు పాల్గొన్నారు.



తిర్మలాపురం గ్రామంలో సీఎం జన్మదిన వేడుకలు

చింతపల్లి నవంబర్ 08(ప్రజాజ్యోతి)





తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు చింతపల్లి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఇందులోనే భాగంగా ఆదివారం తిర్మలాపురం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో నవంబర్ 08 1969లో జన్మదిన ఆయన అంచలనచలుగా ఎదిగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ ఇప్పుడు తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రి కావడం ఎంతో గర్వకారణం అన్నారు.దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో ఈ జన్మదిన వేడుకలు జరుపుకున్నట్లు వారు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గార్లపాటి వెంకటయ్య,ఉజ్జిని రవీందర్ రావు,గార్లపాటి లక్ష్మయ్య, ప్రవీణ్,తోళ్ల సైదులు,కుర్మేటి జగదీష్,సురేష్,శ్రీను,జగన్,తదితరులు పాల్గొన్నారు.

కొండ పెద్ద లింగయ్య గౌడ్ మృతదేహానికి దైద రవీందర్ నివాళులు

నల్లగొండ నవంబర్ 9 (ప్రజా జ్యోతి ప్రతినిధి)



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కొండ యాదయ్య గౌడ్ తండ్రి కొండ పెద్ద లింగయ్య గౌడ్ మృతిచెందగా, ఆయన మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద ఎవీందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కొండ వెంకటేశం, చింతల అంజయ్య, కొండా వెంకన్న, వి. గిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి శాస్త్ర చికిత్స చేసుకున్న కుటుంబాలకు పరామర్శ

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని ఐదో వార్డులో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న పలువురు కుటుంబాలను వాడు కౌన్సిలర్ పాసికంటి సంపత్ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు సతీష్, రవికాంత్ రమేష్ సాయి తేజ సాయి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

గొట్టిముక్కలలో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు

దేవరకొండ, నవంబర్ 09,(ప్రజా జ్యోతి) :

పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని గొట్టిముక్కల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ దేవరకొండ మండల అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్ హాజరై, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి సంబరాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల పార్వతీ వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కడారి అయ్యన్న, ఉపసర్పంచ్ మాచర్ల వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షుడు ముకురోజు రాజు, దేపా సుదర్శన్ రెడ్డి, కడారి రామస్వామి, కుక్కముడి వెంకటయ్య, చాట్ల శ్రీను, మనుపటి బాలమణి, కుక్కముడి దేవదానం, రామావత్ లోక్య నాయక్, జబ్బు అంజి, దుబ్బ చరణ్, రెగటి వంశీ, పిరటి నాగరాజు, జెల్ల అంజి, పంచాయతీ కార్యదర్శి శంకర్, సుమతి, దివ్య, ఎరుకల రామకృష్ణ, పిరటి సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





రాత్రికి రాత్రే చిన్నగూడెం చెరువులో తుమ్మ చెట్ల నరికివేత

- చిన్న గూడెం చెరువుపై కట్టెకోత మిషన్ వ్యాపారుల కన్ను
- 25 తుమ్మ చెట్లను నరికి సామ్ము చేసుకుంటున్న వైనం
- తుమ్మ చెట్లను నరికి పది రోజులు అవుతున్న పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారి నరికిన వారిపై ఇంత వరకు చర్యలు ఎక్కడ?
- గ్రామపంచాయతీ ఫారెస్ట్ రెవిన్యూ అధికారులు స్పందించాలంటన్న గ్రామస్తులు

మాడుగులపల్లి నవంబర్ 9:(ప్రజా జ్యోతి):





మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామమైన చిన్న గూడెం చెరువులోని తుమ్మ చెట్ల నరికివేత కలకలం రేపుతుంది కొందరు కట్టె కోత మిషన్ వ్యాపారులు రాత్రికి రాత్రే చెరువులోని తుమ్మ చెట్లను నరికి వేస్తూ వాటిని తలుపు చెక్కలు ఇతర వస్తువులు గా మార్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందిన చెరువులలో ఉన్న చెట్లను నరికివేసి వ్యాపారం చేసుకోవడానికి వీరికి ఎవరు అనుమతులు ఇచ్చారని ప్రశ్నలు స్థానికులల్లో వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో చెట్లను నరికివేత జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ సుమారు 25 నుండి 30 వరకు చెట్లను నరికి పది రోజులు అవుతున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ కానీ గ్రామ సర్పంచ్ కానీ పట్టించుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చెట్లను నరికిన వారు ఇంత వరకు తెలియక పోవడం వారిపై ఎలాంటి ఫిర్యాది కూడా చేయకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులను వాటి పరిసరాలలోని పచ్చదనాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఈ నరికివేత పై స్పందించని అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గ్రామాలలో పంచాయతీ, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణ ఏది

చిన్నగూడెం చెరువులో జరుగుతున్న తుమ్మ చెట్ల నరికివేతపై ఇరిగేషన్ రెవిన్యూ అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు చెట్లు నరికివేత అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై విచారణ జరిపి అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రికి రాత్రే చెట్లు మాయమవుతున్న అధికారులు నిద్రపోతున్నారా చెరువుల పరిరక్షణ బాధ్యత ఎవరిది? కట్టెకోత మిషన్ వ్యాపారుల పై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు అన్న ప్రశ్నలకు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

13 సంవత్సరాలుగా అన్నదానం, గొప్ప పుణ్యకార్యం..... డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి

- హుజూర్నగర్ రోడ్డులో అయ్యప్ప స్వాములకు నిరంతర అన్నదానం ప్రారంభం

- నేటి నుండి సన్నిధానంలో నిరంతరాయంగా అన్నదానం

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):

నియమ నిష్ఠలతో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులకు గత









13 సంవత్సరాలుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం ఎంతో గొప్ప పుణ్యకార్యమని కోదాడ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. సోమవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో ఉన్న గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13వ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్వార్థం లేని సేవ భావంతో స్వాములకు ఆకలి తీర్చడం దైవ సేవతో సమానమన్నారు.సమాజంలో దైవచింతన, భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు స్వాములకు ఆకలి తీర్చే అన్నదాన సేవలు ప్రశంసనీయమన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి, వారి కుమారుడు ప్రమోద్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ అన్నదానంలో మొదటి రోజు దాదాపు 1000 మంది స్వాములు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నేటి నుండి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని మాలలు ధరించిన స్వాములందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గురుస్వాములు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ముఖాముఖీకి ఉపాధ్యాయుడు రాజశేఖర్‌కు పిలుపు

– సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడనున్న ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):

విదేశీ విద్యాబోధన పద్ధతులపై అధ్యయనం చేసిన కోదాడ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, సైకాలజిస్ట్ చారుగుండ్ల రాజశేఖర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డితో జరిగే ముఖాముఖీ సమావేశానికి ఆహ్వానం లభించింది. జపాన్ విజిట్‌లో భాగంగా అక్కడి మాతృభాషా బోధన, సాంకేతికత, జీవన నైపుణ్యాలను పరిశీలించిన ఆయన, తెలంగాణ విద్యాశాఖ ప్రగతికి తగిన సూచనలను ముఖ్యమంత్రికి వివరించనున్నారు. నవంబర్ 14న హైదరాబాద్ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఈ సమావేశం జరగనుంది. రాజశేఖర్‌కు సీఎం ముఖాముఖీ ఆహ్వానం రావడం పట్ల స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్, అవోపా, వర్తక సంఘం, విజయాభవ ట్రస్ట్, ఆర్యవైశ్య సంఘం మరియు ఉపాధ్యాయ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యమైన విద్య వైపు ఇది మరో ముందడుగు అని ఈ సందర్భంగా రాజశేఖర్ పేర్కొన్నారు.





సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏను ముల రేవంత్ రెడ్డి 57 వ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్ , ఉప సర్పంచ్ నికిత మహేందర్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనాల్లో అందిస్తున్న సంక్షేమ పథకాలతో భారతదేశంలో తెలంగాణని నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మరో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ నీ తెలంగాణలో అధికారంలోకి తేవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కోరుతున్నారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కసాగల చంద్రశేఖర్ , బుగ్గ కొమురయ్య, కొంత మోహన్ రెడ్డి, రఘునాథరాజు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ నవంబర్ 09, (ప్రజా జ్యోతి) :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆయన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలతో పాటు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరింత కాలం కొనసాగుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలందించాలని ఆకాంక్షించారు..





ఆరు సిసి కెమెరాలు ఏర్పాటు

ఆలేరు నవంబర్ 9(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామంలో గ్రామానికి చెందిన గొర్ల యజమానులు 13 దొడ్ల కాపర్లు కలిసి ఆరు సీసీ కెమెరాలను అబిద్ నగర్ ఇన్చార్జ్ సర్పంచ్ కృష్ణారెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కుమారస్వామి సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం వారికి అభినందనలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవులపై దాడులను ఖండిస్తూ కోదాడలో భారీ శాంతియుత ర్యాలీ

పోలీస్ స్టేషన్‌లో పట్టణ సీఐకి, అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రాల సమర్పణ

కోదాడ టౌన్, నవంబర్ 09(ప్రజా జ్యోతి)

దేశవ్యాప్తంగా క్రైస్తవులపై రోజురోజుకూ పెరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ, క్రైస్తవుల హక్కుల పరిరక్షణ, మత స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం కోదాడ పట్టణంలో సోమవారం భారీ శాంతియుత ర్యాలీ





నిర్వహించారు. ఈ ర్యాలీలో క్రైస్తవ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సంఘ పెద్దలు, మహిళలు, యువకులు , క్రైస్తవ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు తొలుత కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పట్టణ సీఐకి క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ మాజీ క్రిస్టియన్ కో-ఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పంది తిరుపతయ్య, సీపీఎం పార్టీ నాయకులు ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుడుముల రాంబాబు, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు వి. యేసయ్య, క్రైస్తవ నాయకులు రూజ్‌వెల్ట్, జి.ఆర్. అబ్రహం, కర్ల ప్రభుదాస్, డేవిడ్ రాజారావు, శాంత వర్ధన్, రాజేష్, సామేలు, కిరణ్, పాల్ చారి, జాన్, కోటయ్య, జాన్ చలమయ్య, డాకూరి ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

కోతుల బెడదతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలి

- బీఆర్ఎస్వీ నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ, నవంబర్ 09, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ పట్టణంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ఇళ్లలోకి చొరబడటం, ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం వస్తువులను చిందరవందర చేయడం వంటి సమస్యలు సృష్టిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారని, కోతుల దాడులతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి అన్ని కాలనీల్లో కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు.



ఇందిరమ్మ ఇళ్లలో చంద్రన్న దీపావళి సంబరాలు!

- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి దీపాలు వెలిగించి,

మిఠాయిలు పంచిన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,నవంబర్ 9 (ప్రజా జ్యోతి):

పేదల సొంతింటి కల సాకారమైన వేళ వారి ఆనందంలో పాలుపంచుకుంటూ హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి ఈ ఏడాది దీపావళి వేడుకలను ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల మధ్య జరుపుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి వారితో కలిసి దీపాలు వెలిగించి,బాణాసంచా కాల్చి,మిఠాయిలు పంచుకుంటూ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ లబ్ధిదారులతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. లబ్ధిదారుల ఇళ్లకు ప్రజాప్రతినిధులు వెళ్లి వారితో కలిసి పండుగ జరుపుకోవడంతో ఆయా కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నిరుపేదలకు సొంతింటి భరోసా కల్పించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, హాలియా మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సహకారం, మార్గదర్శకత్వంలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాల్లో



కొత్త ఆశలు నింపుతోందని, సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ప్రజల మధ్య, ముఖ్యంగా పేద కుటుంబాల ఇళ్లలో పండుగ వేడుకలు నిర్వహించడం ద్వారా వారి సంతోషంలోభాగస్వాములయ్యామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,నకిరేకంటి అన్నపూర్ణ సైదులు,వార్డు ఆఫీసర్ రమావత్ ఈశ్వరీ భాయ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద నరేందర్ రెడ్డి,గోపిశెట్టి సైదులు,వల్లెం వెంకన్న,కాతోజు ఎల్లయ్యచారి, సయ్యద్ గౌస్,నక్కల శ్రీనివాస్ రెడ్డి, బాసిరెడ్డి కృష్ణారెడ్డి, పోనగంటి సాయిచారి, కనకాచారి,చిట్టిమల్ల యాదయ్య,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేత

నార్కట్ పల్లి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి)'

గెలిచిన బహుమతిని నగదు రూపంలో అనారోగ్యంతో బాధపడుతూ మిత్రునికి అందజేసిన సంఘటన మండల కేంద్రంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో చోటు చేసుకున్నది. ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో విజయం సాధించిన సందర్భంగా వచ్చిన బహుమతి నగదు ?5000 అనారోగ్యంతో బాధపడుతున్న తమ మిత్రుడు కల్లూరు వినోద్ కు తోటి స్నేహితులు వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. క్రీడలు కేవలం గెలుపోటములకు పరిమితం కాకుండా, స్నేహబాహం, ఐక్యత సేవ గుణం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆదర్శ యూత్ అధ్యక్షులు నడిగోడు శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ సర్పంచ్ చిరుమర్తి శివశంకర్, కొంపెల్లి సైదులు, సోమనబోయిన వినోద్, జేరిపోతుల శ్రీశైలం, సోమనబోయిన శివ, గంటి కంపు స్వామి, సోమన బోయి న వినోద్, మహమ్మద్ మోహిన్, కొంపెల్లి సాయి చరణ్, సోమనబోయిన మహేష్, కల్లూరు లక్ష్మయ్య పాల్గొన్నారు.



కోదాడలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఉచితంగా కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు

- శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మంగళవారం శిబిరం

- కట్టకొమ్ముగూడెం రోడ్డులోని క్రాంతి స్కూల్ వద్ద నిర్వహణ

- సద్వినియోగం చేసుకోవాలని

కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ పిలుపు

కోదాడటౌన్ ,నవంబర్ 9(ప్రజా జ్యోతి):

పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతో, పట్టణంలోని 30వ వార్డు కౌన్సిలర్ కారింగుల ఉమ అంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించనున్నారు.శంకర కంటి ఆసుపత్రి సహకారంతో జరగనున్న ఈ శిబిరం కోదాడలోని కట్టకొమ్ముగూడెం రోడ్డులో ఉన్న క్రాంతి స్కూల్ వద్ద ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు అందుబాటులో ఉంటుందని కౌన్సిలర్ తెలిపారు.?ఈ శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి, కంటిలో శుక్లాలు, కంటి మీద కండ పెరుగుదల వంటి సమస్యలను గుర్తిస్తారు.శస్త్రచికిత్స అవసరమని తేలిన బాధితులకు ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు, అనంతరం అవసరమైన వైద్య సేవలు, పర్యవేక్షణ కూడా పూర్తి ఉచితంగా అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.?కోదాడ పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు, నిరుపేదలు ఈ అవకాశాన్ని విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ ప్రతులను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. ఇతర వివరాలు మరియు నమోదు కోసం చలిగంటి ప్రసాద్ 90326 69015, స్టాలిన్ 63015 90525 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.



ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏడో వార్డులో ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ వేడుకలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు స్వీట్లు పంపిణీ అందజేసి టపాకాయలు పేల్చి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి కుటుంబ సభ్యులతో పూజా కార్యక్రమం నిర్వహించి వారి ఇంట్లో ఆనందోత్సవాలు నింపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు మరియమ్మ మార్కు, జూకటి సంపత్, నీరజ, సరిత, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, పార్టీ టౌన్ అధ్యక్షుడు సాగర్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, పిక్క శ్రీనివాస్, బండ పర్వతాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





భూదాన్ పోచంపల్లి ప్రెస్ క్లబ్

"నూతన కమిటీ ఏకగ్రీవం"

- అధ్యక్షుడిగా చేరాల ప్రకాష్,

కన్వీనర్‌గా కొండమడుగు కృష్ణస్వామి ఎన్నిక







భూదాన్ పోచంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని భూదాన్ పోచంపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం మండల విలేఖరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా చేరాల ప్రకాష్, గౌరవ సలహాదారులుగా బెదరకోట శ్రవణ్, డబ్బీకార్ కాశీనాథ్, ఉపాధ్యక్షులుగా చేరాల లింగస్వామి, పెరుమాండ్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా దొడ్డమోని వంశీధర్, సహాయ కార్యదర్శిగా గోలి నరేందర్, ప్రచార కార్యదర్శిగా ఎర్రోజు గిరిబాబు, కోశాధికారిగా పోతగళ్ల నరహరి, మండల కన్వీనర్‌గా కొండమడుగు కృష్ణస్వామి ఎన్నికయ్యారు.అదేవిధంగా గౌరవ కార్యవర్గ సభ్యులుగా కటికారెడ్డి దామోదర్ రెడ్డి, రావుల మోహన్ రెడ్డి, చేరాల కిరణ్, వినోభబాబు తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చేరాల ప్రకాష్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్‌ను జిల్లాలో ప్రత్యేక గుర్తింపు కలిగిన సంస్థగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల సాధనకు సమష్టిగా పోరాడుతామని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిరంతరం విధులు నిర్వహించే జర్నలిస్టులకు సమాజంలో తగిన గౌరవం, గుర్తింపు లభించాలన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధితోపాటు సభ్యుల సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధికి నూతన కార్యవర్గం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

హక్కుల కోసం వెళ్తే అరెస్టులా?

- వికలాంగుల పట్ల నిర్బంధ వైఖరి తగదు

గరిడేపల్లి,నవంబరు 09 (ప్రజా జ్యోతి):



వికలాంగుల సమస్యల పరిష్కారం,హక్కుల సాధన కోసం కొడంగల్‌లో నిర్వహించనున్న ధర్నాకు వెళ్తున్న ముగ్గురు వికలాంగుల ను గరిడేపల్లి పోలీసులు అరెస్టు చేయడాన్ని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు ఖండించారు.తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు వెళ్తున్న వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి సొంత నియోజకవర్గంలో నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా అరెస్టులు చేయడం విచారకరమ న్నారు.వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛను అందించాల ని,అర్హులందరికీ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఉద్యో గాల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని,ఇళ్లు లేని వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరా రు.స్వయం ఉపాధి కోసం పూచీ కత్తు లేని రుణాలు అందించాల ని,వికలాంగులకు విద్య,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల ని అన్నా రు.వారి సంక్షేమం కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వికలాంగుల సమస్యలను పరి ష్కరించాల్సిన పాలకులు వారి ఆందోళనలను అడ్డుకోవడం సరికాదన్నారు.అరెస్టు చేసిన ముగ్గురిని వెంటనే విడుదల చేయడంతో పాటు వికలాంగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా నాయకులు గుర్రం నరేష్‌రెడ్డి,లక్ష్మీనారాయణ, భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బాలాజీనగర్‌లో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

దేవరకొండ, నవంబర్ 09, (ప్రజా జ్యోతి) :



పీఏ పల్లి మండలం బాలాజీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీనగర్, పాలపాటి తండాలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ సర్పంచ్ మెగావత్ కిషన్ నాయక్, ఉపసర్పంచ్ భారతి–హనుమంతు, వార్డు సభ్యులు రమేష్, హథీరాం, మాజీ ఎంపీటీసీలు సంగు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, రాము, బయ్య బన్నీ, చందా, చందు, నాథ, యువ నాయకులు సుధాకర్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజాసేవలో మరిన్ని సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షించారు.



పట్టు బట్టలు యాట పాటెల్ అందజేత

- ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిలవార్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంట్లో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసి కుటుంబ సభ్యులకు పట్టుబట్టలు స్వీట్లు టపాకాయలు యాటా పొట్టేలు అందజేసి దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళ సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోలను ఆంజనేయులు, పిఎసిఎస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం, పలు గ్రామాల సర్పంచులు కందుల స్వామి, జన్నే సిద్ధులు, నాగేష్, లింగారెడ్డి, ప్రదీప్, జయమ్మ శ్రీనివాస్, దివ్య మకరజ్యోతి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.





తొలి ఎంపీపీ అస్తమయం.. పోచంపల్లిలో విషాదం

టీడీపీ బలోపేతానికి విశేష కృషి.. చేనేత ఉద్యమంలో చెరగని ముద్ర

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):



రాజకీయ, సామాజిక, చేనేత ఉద్యమ రంగాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న సీనియర్ నాయకుడు, పోచంపల్లి తొలి మండల పరిషత్ అధ్యక్షుడు (మాజీ ఎంపీపీ), మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు బడుగు దానయ్య (69) సోమవారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి వార్తతో పోచంపల్లి ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజకీయ, సామాజిక రంగాల్లో ఆయనతో అనుబంధం ఉన్నవారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.బడుగు దానయ్య రాజకీయ ప్రస్థానం పోచంపల్లి ప్రాంత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తొలి ఎంపీపీగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆయన, తెలుగుదేశం పార్టీ జిల్లా, మండల స్థాయిలో బలోపేతం కావడానికి ఎనలేని సేవలందించారు. దివంగత హోంమంత్రి మాధవరెడ్డికి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు.రాజకీయాలతో పాటు చేనేత రంగంపై ఆయనకు ప్రత్యేక అభిమానం ఉండేది. మాజీ టీడీపీ రాష్ట్ర చేనేత సెల్ నాయకుడిగా చేనేత కార్మికుల సమస్యలపై గళమెత్తుతూ ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. ప్రస్తుతం తిరుపతి పద్మశాలి అన్నసత్రం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, నేతాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పదవులు ఎన్నో.. సేవలు మరెన్నో

ప్రజా జీవితంలో ఎన్నో బాధ్యతలు చేపట్టినా, ప్రజలతో తనకున్న అనుబంధాన్ని చివరి వరకు కొనసాగించిన నాయకుడు బడుగు దానయ్య. ఆయన మరణంతో పోచంపల్లి ప్రాంతం ఒక తొలి ఎంపీపీని, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడిని, చేనేత ఉద్యమ నాయకుడిని కోల్పోయింది. ఆయన లేని లోటు కుటుంబ సభ్యులకే కాకుండా రాజకీయ, చేనేత రంగాలకు కూడా తీరనిదిగా మిగిలిపోనుంది.ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులకు పలువురు నాయకులు, అభిమానులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దానయ్యకు నివాళులర్పిస్తున్నారు.

కలుషిత నీటితో ప్రజలకు గజ్జి,తామర తక్షణమే స్వచ్ఛమైన నీరు సరఫరా చేయాలి

- ఎంపీడీఓకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు

మఠంపల్లి నవంబర్ 9 (ప్రజా జ్యోతి)



మఠంపల్లి మండల కేంద్రంలో ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీరు కలుషితమై వస్తుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆరాల నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు.కలుషిత నీటి వినియోగం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని పేర్కొంటూ,వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు.ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని,కలుషిత నీటి సరఫరాను అరికట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దేవపంగు ప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు తదితరులు పాల్గొన్నారు.ఈ ఫిర్యాదుపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మౌనిక రెడ్డి స్పందిస్తూ.. తమకు దరఖాస్తు అందిందని, 48 గంటల్లో నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపించి నివేదిక అందజేస్తామని తెలిపారు. ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తండ్రి జ్ఞాపకార్థం అంగన్వాడి చిన్నారులకు విద్యా సామగ్రి వితరణ

లాలీ తండా అంగన్వాడి పాఠశాలకు కుర్చీలు,

పలకలు, చార్టులు తదితర వస్తువుల బహూకరణ

మఠంపల్లి, నవంబర్ 9 (ప్రజా జ్యోతి)



తండ్రి జ్ఞాపకాలను పదిలపరుచుకుంటూ, చిన్నారుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయం అందించాలనే గొప్ప సంకల్పంతో మంచ్య తండాకు చెందిన రూపావత్ రవి నాయక్ మానవీయ దృక్పథాన్ని చాటుకున్నారు. తన తండ్రి స్వర్గీయ రూపావత్ మగతా నాయక్ జ్ఞాపకార్థం మఠంపల్లి మండలం లాలీ తండా అంగన్వాడి పాఠశాలకు సుమారు రూ.2,500 విలువైన 6 కుర్చీలు,10 పలకలు, 5 చార్టులు, బలపాలు, ఇతర విద్యా అవసరాల వస్తువులను బహూకరించారు.చిన్నారుల చదువుకు ఉపయోగపడేలా అందించిన ఈ సహాయం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.తండ్రి జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమం చేపట్టడం ఆదర్శనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా లాలీ తండా గ్రామ ప్రజలు, అంగన్వాడి పాఠశాల సిబ్బంది రూపావత్ రవి నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్డీఓ అశోక్‌రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఇందనూరి శ్రీను

నల్లగొండ నవంబర్ 9: (ప్రజా జ్యోతి ప్రతినిధి)


నల్లగొండ జిల్లా ఆర్డీఓ అశోక్‌రెడ్డిని ఈరోజు మాదారం గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన శాలిగౌరారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇందనూరి శ్రీను.



ఇందిరమ్మ ఇంట్లో ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)





యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో ఉప్పు భాగ్య ఇందిరమ్మ ఇంట్లో దీపావళి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంతి మధు హాజరై దీపాల వెలుగులతో, బాణాసంచా మోతలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి గ్రామ ప్రజలు, నాయకులు దీపావళిని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మందికి నిజమైన దీపావళి కానుక అని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిలుకు నాగరాజు , వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గండికోట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి మెమో పోయింది.. దొరికితే అందించండి

గరిడేపల్లి,నవంబర్ 09 (ప్రజా జ్యోతి):

గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బండ్ల ప్రవీణ్ పదో తరగతి మెమోను పోగొట్టుకు న్నాడు.గరిడేపల్లి నుంచి రాయిని గూడెం గ్రామానికి వెళ్తున్న క్రమం లో మార్గమధ్యలో మెమో జారిప డినట్లు తెలిపాడు.ప్రవీణ్ 2020 బ్యాచ్‌లో గరిడేపల్లి జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివాడు.విద్యాభ్యా సం,భవిష్యత్తు అవసరాలకు కీలకమైన ధ్రువపత్రం కావడంతో మెమో కోసం ఆందోళన చెందు తున్నాడు.గరిడేపల్లి--రాయినిగూడెం మార్గంలో ఎవరికైనా మెమో దొరికితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని లేదా బాధితుడికి సమాచారం అందించి సహకరించాలని కోరారు.

ఆలేరు లో ప్రజావాణి

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మండల ప్రజా పరిషత్ ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి శాఖలకు చెందిన అధికారులు ప్రజల నుంచి సమస్యలు వినదులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నందుకు హాజరయ్యారు. ఒక్క దరఖాస్తు స్వీకరించడం జరిగింది అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరు పట్టణంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,కో అప్షన్ సభ్యుడు ఎం.ఎస్ విజయ్ చెల్లెలు శశి కుమారి మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆలేరు పట్టణానికి చెందిన మంగ వెంకటేష్ సతీమణి మంగ రజిత అనారోగ్యంతో బాధపడుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనగాం ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు ,మాజీ మండల టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, ఎజాస్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





శాలిగౌరారం ప్రాజెక్టుకు చామల యాదగిరి రెడ్డి పేరు పెట్టాలి

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వినతి

నల్లగొండ: నవంబర్ 9: (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం ప్రాజెక్టుకు స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా నాయకుడు చామల యాదగిరి రెడ్డి పేరు పెట్టాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నవంబర్ 9న లేఖ రాసి తన విజ్ఞప్తిని తెలియజేశారు.సందర్భంగా చామల యాదగిరి రెడ్డి చేసిన ప్రజాసేవ, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్రను ఎంపీ తన లేఖలో వివరించారు. 1922లో జన్మించిన యాదగిరి రెడ్డి 1944 నుంచి 1948 వరకు నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా ఉద్యమాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేశారు.1950 నుంచి వివిధ రాజకీయ, సామాజిక కార్యక్రమాల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, 1970--80 మధ్యకాలంలో నల్లగొండ తాలూకా అధ్యక్షుడిగా, 1981--96 వరకు గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు సేవలందించారు. 1985లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ చేపట్టిన శాంతి పర్యటన సందర్భంగా కూడా సేవలందించారని లేఖలో పేర్కొన్నారు.శాలిగౌరారం ప్రాంత ప్రజల మధ్య మంచి గుర్తింపు పొందిన చామల యాదగిరి రెడ్డి సేవలను గుర్తించి, ఆయన పేరును శాలిగౌరారం ప్రాజెక్టుకు నామకరణం చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



అయ్యప్పస్వామి గుడి స్థలంకోసం ప్రజాపాలనలో వినతి

పెన్ పహాడ్, నవంబర్ 9(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయ నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం జరిగిన 'ప్రజాపాలన' కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అయ్యప్ప భక్త బృందం అధికారులకు దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, పెన్ పహాడ్ గ్రామం నుండి ప్రతి సంవత్సరం సుమారు 200 మందికి పైగా భక్తులు ఎంతో నిష్టతో అయ్యప్ప మాల ధరిస్తున్నారని తెలిపారు. అయితే, గ్రామంలో భక్తులు నిత్య పూజలు, భజనలు, పడిపూజలు నిర్వహించుకోవడానికి సరైన ఆలయం లేకపోవడంతో ప్రతి ఏటా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. భక్తులందరూ ఒకచోట చేరి పూజా కార్యక్రమాలు నిర్వ హించుకోవడానికి ఆలయ నిర్మాణం ఎంతో అవసరమని, అందుకోసం గ్రామపంచాయతీ కంఠంలో తగిన స్థలాన్ని కేటాయించాలని వారు తమ విజ్ఞప్తిలో కోరారు.వందలాది మంది భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు సానుకూలంగా స్పందించి,త్వరగా స్థల కేటాయింపు జరపాలని గ్రామస్తులు భక్త సమాజం విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో పి. వెంకటేష్,ఎస్. సతీష్,ఆర్.సునీల్, ఎం.నగేష్,రజిని బాయి పటేల్,వి. ఉపేంద్ర,ఎస్.వికాస్ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

భువనగిరి నవంబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్):

రెవెన్యూ శాఖలో పెండింగ్ సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భూసేకరణ, పరిహారం చెల్లింపులు, భూ భారతి దరఖాస్తులు, రీ-సర్వే తదితర అంశాలపై సమీక్షించారు. మండలాల వారీగా, ప్రాజెక్టుల వారీగా భూసేకరణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అవార్డుల జారీ, భూముల స్వాధీనం, పరిహారం చెల్లింపులు, భూ భారతి పోర్టల్‌లో వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ పరిహారం చెల్లింపుల్లో లబ్ధిదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు పరిహారం అందించాలన్నారు. బునాదిగాని కాలువ పరిహారం చెల్లింపుల్లో పెండింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూ భారతి పోర్టల్‌లో పాత, కొత్త దరఖాస్తులు, సర్/ఎమ్మెల్సీ పెండింగ్ క్లెయిమ్స్, జీవో 59 దరఖాస్తులు, రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్టలో ఘనంగా కార్తీకోత్సవాలు

20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు

భువనగిరి నవంబర్ 09(ప్రజా జ్యోతి న్యూస్):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న కార్తీకోత్సవం--2026 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట దేవస్థానం ఈఓ భవని శంకర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. కార్తీకమాస పవిత్రతను చాటుతూ భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంతోపాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయ కళారూపాలను పరిరక్షించాలనే లక్ష్యంతో దేవస్థానం తొలిసారిగా మూడు రోజులపాటు కార్తీకోత్సవాలను నిర్వహించనుంది. ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక పండితుల ప్రవచనాలు, భక్తి సంగీత కచేరీలు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ నెల 20న ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ లక్ష్మీనరసింహ నామార్చన సహిత కోటి పుష్పార్చన నిర్వహించనున్నారు. సాయంత్రం 6 నుంచి 7.30 గంటల వరకు



బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం, రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు తేలు విజయ జానపద భక్తి సంగీత కార్యక్రమం ఉంటాయి.21న సాయంత్రం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు పరంపర సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కళాకారులతో నృత్య ప్రదర్శనలు నిర్వహించనున్నారు. 22న రుద్రాక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒడిస్సీ నృత్య ప్రదర్శన, అభినేత్రి బృందం ఆధ్వర్యంలో



తెలంగాణ దేవాలయాల ఇతివృత్తంతో నృత్య ప్రదర్శనలు, కళాకృష్ణ బృందం పేరిణి నృత్య ప్రదర్శనలు జరగనున్నాయి.తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, భారతీయ శాస్త్రీయ కళారూపాల వైభవాన్ని చాటేలా కార్తీకోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

గరిడేపల్లి,నవంబర్ 09,(ప్రజా జ్యోతి):

గడ్డిపల్లిలో అయ్యప్ప మాలధార ణ స్వాములకు ఆదివారం అన్న దానం నిర్వహించారు.గ్రామానికి చెందిన అనంతుల మహేష్,ఆ యన భార్య భూలక్ష్మి ఆధ్వర్యం లో వివిధ గ్రామాల నుంచి వచ్చి న స్వాములకు అన్నప్రసాదం వడ్డించారు.అంతకుముందు గురుస్వాములు డాక్టర్ రామినేని వీరయ్య,పిట్టల రాజలింగయ్య ఆధ్వర్యంలో గణపతి,సుబ్రహ్మ ణ్య,అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శరణుఘోషతో ఆలయ ప్రాంగ ణం మార్మోగింది.ఈ సందర్భంగా గురుస్వామి డాక్టర్ రామినేని వీరయ్య మాట్లాడుతూ గడ్డిపల్లి అయ్యప్ప దేవాలయం నుంచి ఏటా వందలాది మంది భక్తులు 41 రోజుల మండల దీక్ష అనం తరం ఇరుముడులతో శబరి మలకు వెళ్తారని తెలిపారు. అన్నదాతల కుటుంబం ఆయు రారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని స్వాములు ఆశీర్వదిం చారు.వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో కలకలం.. నలుగురిపై వేటు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని మెహర్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీలో నలుగురిపై సస్పెన్షన్ వేటు పడింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో ఆకుల రాంచందర్, కోట లింగస్వామి, ఏర్పుల అరుణ్ ప్రసాద్, సెలివేరు రెన్ చందర్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు గ్రామ కాంగ్రెస్ శాఖ ప్రకటించింది.గ్రామ కాంగ్రెస్ నాయకులందరూ సమావేశమై చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామ శాఖ అధ్యక్షురాలు ఆకుల శ్రీలత మధుసూదన్ తెలిపారు. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి

హాలియా,నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను హాలియా పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజాసేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా ఆయన చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతమై తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,బొంగరాల ఏసురాజు,దేపావత్ ప్రసాద్ నాయక్, కౌన్సిలర్ సలహాదారులు నకిరేకంటి సైదులు,చిట్టిప్రోలు కరుణాసాగర్,ఎడవల్లి రంజిత్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కందుల మదన్మోహన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు వర్కాల శేఖర్ రెడ్డి, మహమ్మద్ రషీద్,చేనేత సంఘం డైరెక్టర్ గడ్డం రమణయ్య,షేక్ అన్వరుద్దీన్,కోటా నాగిరెడ్డి, పాంపాటి శ్రీనివాస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన (5) గురు తేజ విద్యాలయ చిన్నారులు

కోదాడ టౌన్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):

ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు కోదాడ లోని సి సి రెడ్డి కాన్వెంట్ పాఠశాలలో జరిగాయి. తేజ విద్యాలయ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని (5) గురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జూనియర్ విభాగంలో బెర్టినా, (8వ్త) దివిజ (7వ్త) , రేత్విక (8వ్త) సీనియర్ విభాగంలో రేఖ శ్రీ (10వ్త) దీక్షిత (10వ్త) లు రాష్ట్రస్థాయి కి అర్హత పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులను తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయురాలు తిరుమల మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు.



20 లక్షల ప్రమాద బీమా పట్ల హర్షంవ్యక్తం చేసిన ఆశాలు..

మోతె నవంబర్ 9(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలోని ఆశా కార్యకర్తలకు రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంతో పాటు, 6 నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేసేందుకు అధ్యక్షులు మైముద తో జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆశా కార్యకర్తల సంఘం కోశాధికారి కళమ్మ హర్షం వ్యక్తం చేశారు.నేడు స్థానిక సమావేశం లో ఆమె మాట్లాడుతూ ...ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిరంతరం సేవలందిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలను గుర్తించి ప్రమాద బీమా, ప్రసూతి సెలవుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్వాగతించదగినదన్నారు.అదేవిధంగా ఆశా కార్యకర్తల దీర్ఘకాలిక డిమాండ్లైన నెలకు రూ.18,000 గౌరవ వేతనం పెంపు మరియు రూ.10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించే అంశాలపై కూడా ప్రభుత్వం త్వరితగతిన సానుకూల నిర్ణయం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.ఆశా కార్యకర్తల ఆర్థిక, ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించేలా డిమాండ్ల సాధనకు కృషి చేసిన ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ కి సమావేశం కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వాతి, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.



41 రోజుల పాటు అయ్యప్ప స్వాములకు అన్నదాన సేవ!

- నవంబర్ 10 నుంచి డిసెంబర్ 20 వరకు అన్న సమారాధన

హాలియా,నవంబర్ 9(ప్రజా జ్యోతి)



అయ్యప్ప ఆంజనేయ స్వాముల దీక్షా కాలాన్ని పురస్కరించుకుని అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం, హనుమాన్ శక్తి జాగరణ సమితి తెలంగాణ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో 41 రోజుల పాటు అన్న సమారాధన (అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నవంబర్ 10, 2026 మంగళవారం నుంచి డిసెంబర్ 20, 2026 వరకు ఈ అన్నదాన కార్యక్రమం కొనసాగనుంది.హాలియా పట్టణంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి సహిత భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో మాన్యశ్రీ అఖండ నిష్ఠాపరులు అరుణ్ గురుస్వామి వారి దివ్య ఆశీస్సులతో ఈ పవిత్ర కార్యక్రమానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.41 రోజుల పాటు ప్రతిరోజూ అయ్యప్ప స్వాములకు,భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నారు.భక్తి,సేవాభావం, మానవత్వానికి ప్రతీకగా నిర్వహిస్తున్న ఈ అన్న సమారాధన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

రైతు సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

- చింతపల్లి బయన్న

నార్కట్ పల్లి, నవంబర్ 9(ప్రజా జ్యోతి):



నార్కట్ పల్లి మండలంలోని చౌడంపల్లి గ్రామంలో రైతు సంఘం మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ.... ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈనెల 15న ఎన్జీ కాలేజీలో లక్ష మంది రైతులతో బహిరంగ సభ ఉంటుందని అట్లాగే 14వ తేదీన గడియారం సెంటర్లో రైతు అగ్రి షో నాలుగు రోజులపాటు యబనిర్వహిస్తున్నామని అన్నారు. అసలే ఎలినోవల్ల రైతులు ఇబ్బంది పడుతుంటే అకాల వర్షం వల్ల రైతులు పూర్తిగా నష్టపోయారని యాసింగి పంట వేయవద్దని ప్రభుత్వం చెబుతోంది దానికి బదులుగా రైతుబంధు ఇచ్చి రైతుల్ని ఆదుకోవలని నవంబర్ 15వ తేదీన నల్లగొండ ఎన్జీ కాలేజీలో జరిగే బహిరంగ సభకు జిల్లాలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు భగవంతు రెడ్డి,ఆమనగంటి ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ దామెర వేణు,శాఖ కార్యదర్శి దామర గోపాల్, దామర అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కళ్యాణలక్ష్మి పథకంతో పేద కుటుంబాలకు అండ

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం, నవంబర్09, ప్రజా జ్యోతి:



తెలంగాణలో ఆడబిడ్డల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నడిగూడెం గ్రామానికి చెందిన కళ్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్. మంగతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆడబిడ్డల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి చైతన్య, దున్న లింగయ్య, బాణాల నాగరాజు, షేక్ రియాజ్, కాసాని గోపీనాథ్, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవంబర్ 15న నల్లగొండలో జరిగే ఏఐకేఎస్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

పెన్ పహాడ్ నవంబర్ 9(ప్రజాజ్యోతి):



అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్లగొండలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం భక్తాలపురం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం, వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసం రైతులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై అఖిల భారత కిసాన్ సభ నిర్వహిస్తున్న 36వ జాతీయ మహాసభలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని తెలిపారు. నవంబర్ 15న నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు,ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు అడిమయ్య, రమేష్, పేరయ్య, సోమయ్య, నాగమ్మ, తిరుపమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

వలిగొండ నవంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):



మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, పేదలు, రైతుల సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తూ ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరామ్, పాశం సతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్, బద్దం సంజీవరెడ్డి, రేసు బుచ్చిరెడ్డి, జక్క జంగారెడ్డి, కాసుల వెంకన్న, ఎమ్మె లింగస్వామి, చిలుగురి సతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి):

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమ దంత వైద్యశాల డాక్టర్ సమ అన్నారు.సమ దంత వైద్యశాల 11వ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మాట్లాడారు.దంత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.పేదలకు అందుబాటులో దంత వైద్యాన్ని ఉంచాలని ఆలోచనతో తమ ఆసుపత్రి ప్రతి వార్షికోత్సవం రోజున రెండు రోజులపాటు ఉచిత దంత వైద్య శిబిరాన్ని గత 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేటలోనే కాకుండా వివిధ ప్రాంతాల్లో తమ బ్రాంచీలు ఉన్నాయని తెలిపారు.దంత సమస్యలకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.రెండు రోజులపాటు నిర్వహించే ఉచిత దంత వైద్య శిబిరాన్ని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నూతనకల్. నవంబర్ 09 (ప్రజా జ్యోతి):

నూతనకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆదేశానుసారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నకిరేకంటి వెంకన్న యాస పుల్లారెడ్డి చురుకంటి చంద్రారెడ్డి ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి జహంగీర్ ఇమ్మారెడ్డి మహేష్ రెడ్డి జటంగి గణేష్ పగిళ్ల అశోక్ నెల్లుట్ల మహేష్ కందుకూరి శ్రీకాంత్ చందు మురళి శ్రీను ఉపేందర్ భాను తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి: ఎంపీడీఓ జలంధర్ రెడ్డి

వలిగొండ నవంబర్ 09(ప్రజాజ్యోతి న్యూస్):

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీఓ జలంధర్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణిలో వివిధ సమస్యలపై బాధితులు రెండు ఫిర్యాదులు అందజేశారు. సంబంధిత అధికారులు అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ్, వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఎంపీఓ, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, విద్యుత్ ఏఈ నర్సింహ, ఎంఈఓ భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధిక సాంద్రత పత్తి సాగుపై రైతులకు అవగాహన

చింతలపాలెం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :

మండలంలోని కిష్టాపురం గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం, క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ పత్తిని దగ్గర దగ్గరగా సాళ్లలో సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, మొక్కల పెరుగుదల నియంత్రణ, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం పత్తి క్షేత్రాన్ని సందర్శించి రైతులకు సాగు విధానాలను వివరించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తక్కువ నీటితో పండే పెసర, మినుము, అలసందలు, బొబ్బర్లు వంటి అపరాల పంటలను సాగు చేయాలని సూచించారు. పంట మార్పిడితో నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పత్తి కట్టెలను తగులబెట్టకుండా రోటోవేటర్‌తో భూమిలో కలియదున్నాలని సూచించారు. మిరప పంటలో పురుగులు, తెగుళ్ల నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భవన్, చింత్రియాల సర్పంచ్ సకినాల తిరుపతిరావు, నాయకులు షేక్ దాదాబుడే, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నేటి ప్రజావాణికి 56 దరఖాస్తులు

- ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- పెండింగ్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి - అదనపు కలెక్టర్ బి.హరిసింగ్

సూర్యాపేట కలెక్టరేట్ నవంబర్ 09(ప్రజా జ్యోతి):

ప్రజల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ ఆదేశించారు.ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.జిల్లా,మండల స్థాయిల్లో స్వీకరించే ప్రతి దరఖాస్తును ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు.ప్రజావాణి పోర్టల్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని,కొత్తగా అందిన అర్జీలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ముఖ్యంగా రాష్ట్రస్థాయి ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.ప్రతి అధికారి తమ లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మండల స్థాయిలో



ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.మండల స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను స్థానికంగానే పరిష్కరిస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 56 దరఖాస్తులు అందాయి. వీటిలో భూ, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 24, డీపీఓకు 4, పీడీ హౌసింగ్‌కు 2, డీడబ్ల్యూఓకు 3, డీఈఓకు 4, డీఎంహెచ్ఓకు 2,డీఆర్డీఓకు 2 దరఖాస్తులు అందాయి.మరో 15 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవిగా



ఉన్నాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శిరీష,డీఆర్డీఓ పీడీ సన్యాసయ్య, డీఎంహెచ్ఓ వెంకటరమణ, సీపీఓ కిషన్, సీఎఫ్ఓ దామోదర్‌రెడ్డి, డీఎస్ఓ మోహన్‌బాబు, డీడబ్ల్యూఓ నరసింహారావు, డీపీఓ యాదగిరి, డీఐఈఓ సులోచనరాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్‌రెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందేలా నాణ్యమైన సేవలు

ఎంజీ షాపింగ్ మాల్ లో నిర్వహించిన లక్కీ డ్రా లో పాల్గొన్న బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ షాపింగ్ మాల్ వారు వస్త్ర రంగంలో నాణ్యమైన సేవలను అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, అభిమానాన్ని పొందుతూ ముందుకు సాగుతున్నారని బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ షాపింగ్ మాల్ యజమాని సాగిరాజు వెంకటవాసు, వెంకట పద్మావతి ఆధ్వర్యంలో దసరా, దీపావళి పండుగల సందర్భంగా లక్కీ డ్రా లో పాల్గొని మాట్లాడారు.దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే అన్ని రకాల వస్త్రాలను ఎంజీ షాపింగ్ మాల్ లో అందుబాటు ధరలోనే ఉన్నట్లు తెలిపారు.అనంతరం సాగిరాజు వెంకటవాసు మాట్లాడుతూ దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని ప్రతి వెయ్యి రూపాయల కొనుగోలుపై ఒక లక్కీ డ్రా కూపన్ అందించినట్లు తెలిపారు.లక్కీ డ్రా కార్యక్రమానికి బిగ్ బాస్ కంటెస్టెంట్ ఝాన్సీ రావడం ఆనందంగా ఉందన్నారు.లక్కీ డ్రా లో విజేతలు కాని వారికి ఈ కూపన్లపై సంక్రాంతి పండుగ వరకు అదనంగా ఐదు శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు.లక్కీ డ్రా లో మొదటి బహుమతి టీవీఎస్ జుపిటర్ ను టి.హరీష్, రెండవ బహుమతి బాయ్స్ సైకిల్ ను జటంగి వెంకన్న, మూడో బహుమతి లేడీస్ సైకిల్ ను చీకూరి ప్రకాష్ గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఎంజీ షాపింగ్ మాల్ వెంకట పద్మావతి,తనూజ్, మేనేజర్ వర్మ, కస్టమర్లు పాల్గొన్నారు.



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి):



సూర్యాపేట మున్సిపాలిటీలోని అన్ని వార్డుల సమగ్రాభివృద్ధే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది,రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 17వ వార్డు భగత్‌సింగ్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ఇప్పటి వరకు సూర్యాపేటలో 1000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని వార్డుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.సూర్యాపేట రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో మరిన్ని మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సూర్యాపేట అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లను అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ భైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్, నాయకులు రేగటి సైదులు, రాజేష్, వీరయ్య, మాల్సూర్, కుంచం రాజు, సైదులు, కృష్ణ, జానీ, సైదాచారి, వార్డు ఆఫీసర్ నాగార్జున,మహేష్, లలిత, శాంత, సింధుజ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు భరోసా.. కొనుగోళ్లకు శ్రీకారం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):

మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఐకేపీ ఆధ్వర్యంలో కనుముక్కుల, మెహర్ నగర్, హైదర్పూర్, జూబ్లక్ పల్లి, గౌస్కుండా, ఇంద్రియాల గ్రామాల్లో, పీఏసీఎస్ ఆధ్వర్యంలో దోతిగూడెం,





అంతమ్మగూడెం, జిబ్లాక్ పల్లి, దంతూరు, ఇంద్రియాల, కనుముక్కుల, అబ్దుల్లా నగర్ గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, వైస్ చైర్మన్ కొట్టం కరుణాకర్ రెడ్డి, సర్పంచులు చిలువేరు లక్ష్మయ్య, ఆర్ల కావ్య వెంకటేష్, మునుకుంట్ల నరేష్ గౌడ్, కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి, మండల నాయకులు మలిపెద్ది అంబరీష్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు గుండ్ల వేణు, సామల రాజిరెడ్డి, ఉప సర్పంచులు ఆర్ల లింగస్వామి యాదవ్, కేసారం పూజిత, సంపత్ రెడ్డి, గంగాదేవి గురువయ్య, వాకిటి బాల్ రెడ్డి మండల వివిధ పార్టీల నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీకి అనుమతివ్వొద్దు

- 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను కాపాడాలి..

- కలెక్టర్‌కు రైతుల విజ్ఞప్తి

నల్లగొండ నవంబర్ 9 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

శాలిగౌరారం: నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామ పరిధిలోని మూసి పరివాహక ప్రాంతంలో ఇసుక క్వారీ ఏర్పాటును నిలిపివేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.గత 60 సంవత్సరాలుగా తమ





గ్రామ పరిధిలోని భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని రైతులు తెలిపారు. తరతరాలుగా ఈ భూములపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఇసుక క్వారీ ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనివల్ల తమ సాగుభూములు దెబ్బతినడంతో పాటు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఇసుక క్వారీకి సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను నిలిపివేసి, రైతులకు న్యాయం చేయాలని కోరారు. తమ సాగుభూములను కాపాడేందుకు అధికారులు తక్షణమే స్పందించి ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జిబ్లక్‌పల్లి బీజేపీ అధ్యక్షుడిగా పగడాల లింగస్వామి ఏకగ్రీవం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):

మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామ బీజేపీ శాఖ అధ్యక్షుడిగా పగడాల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ, బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. యువమోర్చా కమిటీని సైతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు లింగస్వామి మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతానని తెలిపారు.



బహిరంగంగా మద్యం సేవించిన తొమ్మిది మందిపై కేసు రెండు వాహనాలు స్వాధీనం

వలిగొండ నవంబర్ 09 (ప్రజాజ్యోతి న్యూస్):

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న తొమ్మిది మందిపై వలిగొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రొద్దుటూరు--ఎదుళ్లగూడెం గ్రామ శివారులో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వలిగొండ ఎస్ఐ హెచ్చరించారు.



అంబేద్కర్ ఆశయాలే భావితరాలకు మార్గదర్శకం..
వాయిలసింగవరం పంచాయతీకి చిత్రపటం బహుకరణ...

అనంతగిరి, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):



అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామ పంచాయతీకి గ్రామానికి చెందిన కలకొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని సోమవారం బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం లభించాయని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవడంతో పాటు వాటిని ఆచరణలో పెట్టాలని సూచించారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని, కార్యాలయానికి వచ్చే ప్రజలకు, గ్రామస్తులకు ఆయన జీవితం, ఆశయాలు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి ముందుకొచ్చిన కలకొండ బ్రదర్స్‌ను ప్రత్యేకంగా అభినందించారు.విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలకొండ శ్యామ్ (నిరీక్షణ ప్రింటర్స్), కలకొండ భరత్, కలకొండ శేఖర్, కలకొండ బిక్షం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సౌమ్య, గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు, సీనియర్ మేట్ చింతా సునిత, చింతా రాములు, గ్రామ పంచాయతీ సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో నవంబర్ 11న ఉచిత మెగా ఆరోగ్య శిబిరం
న్యూరాలజీ,జనరల్ మెడిసిన్,ఆర్థోపెడిక్ వైద్య నిపుణులతో పరీక్షలు
డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు ఉచితం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి):

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సూర్యాపేట పట్టణంలోని జమ్మిగడ్డ హెల్తీపై ఆసుపత్రిలో ఈ నెల 11వ తేదీ బుధవారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.డాక్టర్ అపర్ణ,డాక్టర్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ శిబిరంలో న్యూరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్ విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు అందుబాటులో ఉండనున్నారు.మెదడు,వెన్నుపాము, నరాల సంబంధిత సమస్యలు, పక్షవాతం, మూర్ఛ, మైగ్రేన్, పార్కిన్సన్స్ వ్యాధి, నరాల నొప్పులు, చేతులు, కాళ్లలో తిమ్మిర్లు, తల తిరగడం,మతిమరుపు వంటి సమస్యలకు వైద్య సంప్రదింపులు అందించనున్నారు.అదేవిధంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు,దీర్ఘకాలిక జ్వరాలతో పాటు షుగర్,బీపీ,కిడ్నీ సంబంధిత సమస్యలకు జనరల్ మెడిసిన్ వైద్య సేవలు అందించనున్నారు. ఆర్థోపెడిక్ విభాగంలో మోకాళ్లు,నడుము, మెడ,వెన్నునొప్పులు,కీళ్ల సమస్యలు, ఎముకల అరుగుదల, ఫ్రాక్చర్లు,ప్రమాదాల వల్ల కలిగే గాయాలు,సయాటికా,వెన్నెముక డిస్క్ సమస్యలకు పరీక్షలు నిర్వహించనున్నారు.శిబిరానికి వచ్చే వారికి వైద్యుల సంప్రదింపు రుసుము పూర్తిగా ఉచితమని నిర్వాహకులు వెల్లడించారు.అవసరమైన వారికి ఈసీజీ,ఎక్స్‌రే తదితర వైద్య పరీక్షలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు వివిధ ఆరోగ్య బీమా పథకాల ద్వారా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,అర్హత,వైద్య అవసరాలను బట్టి ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్, కిడ్నీ సమస్యలు, ఎముకల విరుగుడు వంటి వాటికి శస్త్రచికిత్స సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని సూర్యాపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు.మరిన్ని వివరాలకు 70759 41757 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వేదిక: హెల్తీపై హాస్పిటల్,జమ్మిగడ్డ, సూర్యాపేట.

తేదీ:నవంబర్ 11,2026 (బుధవారం) సమయం:ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు.

మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దు ఎస్ ఐ గోపతి సతీష్

రామన్నపేట నవంబర్ 9 (ప్రజా జ్యోతి)





డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని స్థానిక ఎస్ ఐ జి.సతీష్ సూచించారు సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ ఆవరణలో సిబ్బందితో కలిసి ప్రజలకు డ్రగ్స్ , గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు యువతి యువకులకు గంజాయి,డ్రగ్స్ విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు , వినియోగిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చదువు, క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు.ఈ అవగాహన ర్యాలీలో సిబ్బంది స్వామి నాయక్, నరసింహ, ప్రశాంత్ ,స్వామి, సైదులు పాల్గొన్నారు.

సరిహద్దులు తేల్చకుండా ఇసుక తవ్వకాలేంటి?

- పేరబోయినగూడెం రీచ్ నిలిపివేయాలని చిత్తలూరు గ్రామస్థుల డిమాండ్

- అదనపు కలెక్టర్ బి.హరిసింగ్‌కు వినతిపత్రం అందజేత

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 09(ప్రజా జ్యోతి):

సూర్యాపేట జిల్లా నాగారం మండలం పేరబోయినగూడెం,నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామాల మధ్య ఇసుక రీచ్ సరిహద్దు వివాదాన్ని తక్షణమే పరిష్కరించాలని,అప్పటివరకు పేరబోయినగూడెం ఇసుక రీచ్ కార్యకలాపాలను నిలిపివేయాలని నల్లగొండ జిల్లా శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్‌రెడ్డి,చిత్తలూరు గ్రామ సర్పంచ్ గిరగాని వెంకన్న,గ్రామ ఇసుక రీచ్ కమిటీ అధ్యక్షుడు భీమగాని వెంకన్న డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం చిత్తలూరు గ్రామ ఇసుక రీచ్ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరబోయినగూడెం గ్రామానికి చెందిన వారు చిత్తలూరు గ్రామ సరిహద్దుల్లోకి వచ్చి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని ఆరోపించారు.దీంతో గ్రామ పరిధిలో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు గ్రామాల మధ్య ఇసుక రీచ్ సరిహద్దులను అధికారులు స్పష్టంగా నిర్ధారించాలని కోరారు.గతంలో ఈ సమస్యపై ఆర్డీఓ, మైనింగ్ శాఖ అధికారులకు పలుమార్లు



వినతిపత్రాలు అందజేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. సరిహద్దులపై స్పష్టత వచ్చే వరకు ఇసుక తవ్వకాలు, తరలింపును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రెండు గ్రామాల మధ్య వివాదం మరింత ముదరకముందే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ధర్నాలో చిత్తలూరు గ్రామ ఉపసర్పంచ్ యన్నమల్ల శంకర్, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి, కోఆప్షన్ సభ్యుడు దాసరి దేవచిత్త, సుంకరి వినీత్, చిలువేరు కిరణ్, యర్ర లక్ష్మి, రాచమల్ల సైదమ్మ, శంభయ్య, తేలుకుంట్ల జయమ్మ, పీరనాయకం జ్యోతి, నరేష్‌తో పాటు చిత్తలూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు ఉపాధి కల్పించాలి..

ఉపాధి హామీ పథకం అమలుకు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం..

ఉపాధి లేక ఇబ్బందులు.. ప్రత్యేక పనులు మంజూరు చేయాలి..



నల్లగొండ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని మూడవ వార్డు కౌన్సిలర్ సామ సుజాత యాదవ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. చండూరు మున్సిపాలిటీలోని లకినేనిగూడెం, అంగడిపేట, చండూరు ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు నెలకొని పనులు లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవించే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు తగ్గి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్న లకినేనిగూడెం, చండూరు,



అంగడిపేట ప్రాంతాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో అక్కడి ప్రజలు ఉపాధి హామీ పథకం ప్రయోజనాలను కోల్పోయారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల తరహాలోనే మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేదలు, కూలీలు, వ్యవసాయ కార్మికులకు కూడా ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక ఉపాధి పనులు మంజూరు చేసి, నిరుపేద కుటుంబాలకు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ నాయకులు చేపూరి దశరథ యాదవ్, శోభ, లలిత, జానమ్మ, పద్మ, మల్లమ్మ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌కు బీఎన్ రెడ్డి లైఫ్ కేర్ హాస్పిటల్ యాజమాన్యం ఘన సన్మానం

దేవరకొండ, నవంబర్ 09, (ప్రజా జ్యోతి) :

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్‌ను హైదరాబాద్‌లోని బీఎన్ రెడ్డి లైఫ్ కేర్ హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రవీంద్ర కుమార్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం ఆయనతో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటిస్తూ పలు అంశాలపై చర్చించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.ఈ కార్యక్రమంలో బీఎన్ రెడ్డి లైఫ్ కేర్ హాస్పిటల్ యాజమాన్య ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ఉత్కంఠభరితంగా కబడ్డీ పోటీలు

చింతలపాలెం, నవంబర్ 9 (ప్రజాజ్యోతి) :

మండల కేంద్రంలో జై హనుమాన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల స్థాయి వన్డే కబడ్డీ టోర్నమెంట్‌ను ఎస్సై పరమేష్ సోమవారం ప్రారంభించారు. జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మోర్తల నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని హోరాహోరీగా తలపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి జంగాల పుల్లయ్య, జాతీయ కబడ్డీ క్రీడాకారులు పొదిల కార్తీక్, బత్తుల రవితేజ, మలావత్ రాముడు, రేటజు శ్రీకాంత్, లింగరాజు, గ్రామ పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు ఉద్యోగ, ఉపాధి మార్గాల వైపు యువత పయనించాలి

యువతకు ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు పిలుపు



రామన్నపేట నవంబర్ 9 (ప్రజా జ్యోతి)

రామన్నపేట: డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ వంటి వ్యసనాలకు బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించి సన్మార్గంలో పయనించాలని ది మిషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ కొట్టే ఏడుకొండలు యువతకు పిలుపునిచ్చారు.మునిపంపుల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ శాఖ, ఎక్సైజ్ శాఖ వారి సహకారంతో "హలో యువత.. ఎటువైపు నీ భవిత!" అనే నినాదంతో గ్రామ యువతకు డ్రగ్స్, గంజాయి, మద్యం, బెట్టింగ్ తదితర వ్యసనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.గ్రామ



సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొట్టే ఏడుకొండలు మాట్లాడుతూ యువత దేశానికి,సమాజానికి భవిష్యత్తు ఆశాకిరణాలని, అలాంటి యువత మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను అంధకారం చేసుకోవడం బాధాకరమన్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలను, సామాజిక సంబంధాలను విచ్ఛిన్నం చేస్తుందని హెచ్చరించారు.రామన్నపేట ఎస్.ఐ గోపతి సతీష్ మాట్లాడుతూ బెట్టింగ్, ఆన్‌లైన్ జూదం వంటి వ్యసనాలకు అలవాటుపడి యువత ఆర్థికంగా నష్టపోవడంతో పాటు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను, కుటుంబ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా యువత తమ జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు.చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగం, ఉపాధి, క్రీడలు, సామాజిక సేవ వంటి నిర్మాణాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం గురించి తెలిసినప్పుడు పోలీస్, ఎక్సైజ్



శాఖల దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ గ్రామ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనే ఉద్దేశంతోనే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. యువత భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, మునిపంపుల గ్రామాన్ని మత్తు పదార్థాలు, బెట్టింగ్, ఇతర వ్యసనాలకు దూరంగా ఉన్న ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు."వ్యసనాలను వీడుదాం.. జీవితాలను నిర్మించుకుందాం.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పోటీ పడదాం" అనే సందేశంతో యువతలో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై అరుణ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, విఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ రాంరెడ్డి, సామాజిక కార్యకర్త నీలం శేఖర్, ఉపాధ్యాయులు కుక్కడపు రమేష్, పాలకవర్గం సభ్యులు యాదాసు లక్ష్మణ్,మేకల రాములు,కునూరు లక్ష్మమ్మ,గంటెపాక శ్రీను, మేకల జలేందర్ మాజీ యంపిటిసి గాదె పారిజాత,గంటెపాక శివ కుమార్,వేముల సైదులు, బూరుగు గోపి కృష్ణ, తోలుపునూరి చంద్రశేఖర్,జితేందర్,ఉడుతల శ్రీనివాస్,ఏలూరి అనిత,బాదే మంజుల,యాదాసు శోభ, బూడిద మారయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి..

మోడల్ స్కూల్ జేఏసీ తరఫున కలెక్టర్‌కు వినతిపత్రం

నల్గొండ నవంబర్ 9,(ప్రజా జ్యోతి):

రాష్ట్రంలోని 194 ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆదర్శ పాఠశాల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి నాయకులు కోరారు. ఈ మేరకు సమితి రాష్ట్ర నాయకులు, ప్రగతిశీల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తరాల జగదీష్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గత 13 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆదర్శ పాఠశాలలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఖాతా నుంచి వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలు, ఉద్యోగుల భవిష్య నిధికి సంబంధించిన ప్రభుత్వ వాటా బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు జూన్ 2013 నుంచి కాల్పనిక సర్వీసు గుర్తింపు కల్పించి, అర్హులకు పదోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత పథకం అమలు చేయడంతో పాటు, గంటల ప్రాతిపదికన పనిచేసే ఉపాధ్యాయులకు కనీసం రూ. 35 వేల వేతనం చెల్లించాలని, తాత్కాలిక నియామక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని



కోరారు.ఈ సందర్భంగా తరాల జగదీష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 194 ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న సుమారు 3 వేల మంది శాశ్వత ఉద్యోగులు, 200 మంది గంటల ప్రాతిపదికన పనిచేసే ఉపాధ్యాయులు, తాత్కాలిక ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. విద్యారంగానికి విశేష సేవలందిస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ఇకనైనా పరిష్కరించాలని అన్నారు.వినతిపత్రంలోని అంశాలను పరిశీలించి సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ నెల 17వ తేదీలోగా ప్రభుత్వం స్పందించకపోతే అదే రోజు పాఠశాల విద్యాశాఖ సంచాలకుల కార్యాలయాన్ని ముట్టడిస్తామని తరాల జగదీష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సయ్యద్ సలీం, అక్కినేపల్లి శ్రీనివాస్, అనిల్ కుమార్, సత్తయ్య, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, ఫస్సీ అహమ్మద్, పురుషోత్తం, ఖలీల్ అహమ్మద్, ప్రదీప్, నరేంద్రబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండకు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు రాక..

-12న గిరిజన గ్రామాల సందర్శన..

- జిల్లా అధికారులతో సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం..

- జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో ప్రత్యేక సమావేశం..

నల్గొండ, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు శ్రీ జాతోతు హుస్సేన్ ఈనెల 12న నల్గొండ జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయనతోపాటు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి అమిత్ నిర్మల్, డైరెక్టర్ డాక్టర్ పి. కళ్యాణ్ రెడ్డి, సలహాదారు ఎం. కిరణ్ కుమార్ కూడా జిల్లాకు రానున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 12న ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి నల్గొండకు చేరుకోనున్న కమిషన్ బృందం తొలుత షెడ్యూల్డ్ తెగల గ్రామాలను సందర్శించనుంది. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై గిరిజన ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నారు. అదేవిధంగా స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో షెడ్యూల్డ్ తెగల ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నారు. అదే రోజు రాత్రి నల్గొండలో బస చేసి, ఈనెల 13న సూర్యాపేట జిల్లాకు వెళ్లనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.



వచ్చే వారంలోగా 75 శాతం ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి..

పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి..

- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్









నల్లగొండ, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):

ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల్లో వచ్చే వారంలోగా 75 శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 301 ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయని, వచ్చే వారంలోగా 200, ఆ తర్వాతి వారంలో మరో 100 ఫిర్యాదులు పరిష్కరించాలని సూచించారు. 30 రోజులు దాటిన 149 ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. వసతి గృహాలను తనిఖీ చేసి మరుగుదొడ్ల నిర్వహణ, భోజన నాణ్యత, పరిసరాల పరిశుభ్రతపై నివేదికలు సమర్పించాలని మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. విద్యార్థులందరికీ ఈ నెలాఖరులోగా ఆధార్ కార్డులు జారీ చేయాలని, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పైపులైన్ల మరమ్మతులు చేపట్టాలని, వర్షపు నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. చేయూత పింఛన్లను నిబంధనల ప్రకారం అర్హులకే అందించాలని స్పష్టం చేశారు. ఈ నెల 12న జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ జిల్లా పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రతి నెల ఐదో తేదీలోగా అధికారుల పర్యటనల డైరీ సమర్పించాలని, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించి వివరణ, తీసుకున్న చర్యల నివేదిక అందించాలని సూచించారు. ప్రజావాణికి గైర్హాజరైన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టరేట్ ఏ.ఓ. మోతిలాల్‌ను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో మొత్తం 85 ఫిర్యాదులు అందగా, రెవెన్యూ శాఖకు 39, ఇతర శాఖలకు 46 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి, డీఆర్వో దశరథ్, డీఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మైనారిటీ యువతకు ఉచిత పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్..

కానిస్టేబుల్, ఎస్ఐ, గ్రూప్స్ అభ్యర్థులకు అవకాశం..

దరఖాస్తులకు ఈ నెల 12 చివరి తేదీ..

జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజేందర్ రెడ్డి

నల్లగొండ నవంబర్ 9,(ప్రజా జ్యోతి):

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనారిటీ విద్యార్థులు, నిరుద్యోగ యువతకు వివిధ పోటీ పరీక్షలకు అవసరమైన ఉచిత అధ్యయన సామగ్రి అందించనున్నట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి టి. విజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐతో పాటు గ్రూప్-1, 2, 3, 4 పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అర్హులైన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 12వ తేదీలోపు నల్లగొండ జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మైనారిటీ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.